క్లుప్తంగా

మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

బోనకల్: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని తహసీల్దార్ పున్నం చందర్ అన్నారు. శనివారం మండలంలోని జానికీపురం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి.. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం పోలింగ్ స్టేషన్స్‌ను పరిశీలించి కొత్త ఓట్లు నమోదు వివరాలను బీఎల్వోలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ఐ లక్ష్మణ్ తదితరులున్నారు.

మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

వైరా: దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం ఐద్వా రాష్ట్ర సహాక కార్యదర్శి బుగ్గవీటి సరళ అన్నారు. వైరాలోని మధు జూనియర్ కళాశాలలో ఐద్వా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలో చిన్నారులు, యువతులు, మహిళలపై నిత్యం అత్యాచారాలు, హత్యలు జరుగుతున్న ప్రభుత్వాలు పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. మాజీ ఎంపీపీ బొంతు సమత, మెరుగు రమణ, తోట కృష్ణవేణి, మాడపాటి సుజాత, గుడిమెట్ల రజిత, గుమ్మా సాయి లక్ష్మీ, బత్తుల ప్రమీల, చావా కళావతి, తాటి కృష్ణకుమారి పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

మధిర: అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ అన్నదాన కమిటీ నిర్వాహకుడు కోనా జగదీష్ తెలిపారు. మధిర పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద శుక్రవారం అన్నదానం చేశారు. నవిక సాయి, సుందర సాయిరాం ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జగదీష్ ప్రారంభించారు. అన్నదానం చేయదలచిన వారు 798165 2195 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఆరోగ్యమైన ఆహారం తీసుకోవాలి

సత్తుపల్లిరూరల్: విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని కేపీఆర్ గౌతమ్ పాఠశాలలో నిర్వహించిన హెల్దీఫుడ్, జంక్‌ఫుడ్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హెల్దీఫుడ్‌కు సంబంధించిన పదార్థాలను విద్యార్థులు ప్రదర్శించారు. వీరికి పాఠశాల నిర్వాహకులు కొప్పుల ప్రసాద్‌రెడ్డి, దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్‌లు బహుమతులు అందించి ప్రోత్సహించారు.

ఇష్టపడి చదవండి..

సత్తుపల్లిటౌన్: ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని అమెరికన్ విద్యావేత్త పాల్ అన్నారు. శనివారం పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో గడపటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అక్కడి ట్రాఫిక్ విధానానికి, ఇండియా ట్రాఫిక్ విధానానికి పూర్తి భిన్నంగా ఉంటుందన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పి.నాగేశ్వరరావు, సత్యనారాయణ, జాన్ విల్సన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హక్కులను కాపాడుకుందాం

ఏన్కూరు: హక్కులను కాపాడుకోవాలని మానవహక్కుల జాతీయ అధ్యక్షుడు బొడ్డు పాటి దాసు కోరారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన శనివారం మానవహక్కుల సంఘం సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మానవ హక్కుల రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తెల్లూరి చిన్న యేసు, తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు, ప్రిన్సిపాల్ సింహాచలం పాల్గొన్నారు.

మోదీ పాలనకు ప్రతిరూపమే మహారాష్ట్ర ఫలితాలు

సత్తుపల్లిరూరల్: మహారాష్ట్ర ప్రజలు ప్రధాని మోదీ పరిపాలనపై నమ్మకంపెట్టి.. మోదీతోనే ఈ దేశం అభివృద్ధి చెందుతుందని భావించి 288 సీట్లకు 220 సీట్లు ఎన్‌డీఏ కూటమికి కట్టబెట్టి అఖండ విజయం అందించారని బీజేపీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లిలోని నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కూడా ఎప్పుడు ఎన్నికలు జరిగిన బీజేపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

మామపై అల్లుడి దాడి

తల్లాడ: మామపై అల్లుడు దాడిచేసిన ఘటన మండలంలోని అన్నారుగూడెంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ కొండల్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. అన్నారుగూడెంకు చెందిన గోనా కిరణ్ మామ పెద్దిన్ని రాముతో గొడవపడి స్క్రూ డ్రైవర్‌తో బలంగా పొడిచాడు. దీంతో రాముకు గాయాలయ్యాయి. ఈ మేరకు కిరణ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చలిలో.. వెచ్చని నేస్తాలు

- రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రత
- రంగురంగులతో ఉలెన్ స్వెటర్లు
- ఆకర్షణీయమైన రూపాల్లో లభ్యం
- ఊపందుకున్న కొనుగోళ్లు
- నాణ్యత, సైజు ఆధారంగా ధరలు




సత్తుపల్లిలో ఉన్న దుస్తులు కొనుగోలు చేస్తున్న స్థానికులు

సత్తుపల్లిటౌన్: సీతాకాలం రానే వచ్చింది.. చలి రోజురోజుకు పంజా విసురుతోంది. ఉష్ణోగ్రతల్లో కూడా అనేక మార్పులు సంతరించుకుంటున్నాయి. ఉదయం, రాత్రి వేళల్లో చలి తీవ్రత పెరుగుతోంది. చలి నుంచి ఉపశమనం పొందేందుకు, వెచ్చదనం పొందేందుకు ఉన్ని, ఇతర ప్రత్యేక దుస్తులను ప్రజలు ఆశ్రయిస్తున్నారు.

వెచ్చని నేస్తాలు వచ్చాయి..

పట్టణంలోని రెవెన్యూ కాంప్లెక్స్ ప్రాంగణం, అటవీశాఖ కార్యాలయం, బీఎస్ఎన్ఎల్ ఆఫీస్, వేంసూరురోడ్ ప్రాంతాల్లో మధ్యప్రదేశ్‌కు చెందిన పలు కుటుంబాలు వచ్చి ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేశాయి. ఇక్కడ దుప్పట్లు, స్వెట్టర్లు, మఫ్లర్లను విక్రయిస్తున్నారు. చలి పెరుగుతుండటంతో వీటి అమ్మకాలు జోరందుకున్నాయి.

ఆకర్షణీయంగా మోడల్స్..

చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరు చలి నుంచి ఉపశమనం పొందేందుకు చలికోట్లను దరిస్తుంటారు. చలికాలం దళసరి దుస్తులు వేసుకోక తప్పదు.. పట్టణంలోని స్వెట్టర్ల దుకాణాల వద్ద పలు రకాల స్వేటర్లు, చేతి గ్లౌజ్‌లు, తలకు మంకీక్యాప్‌లు, జర్కిన్లు, మఫ్లర్లు, ఉన్నితో చేసిన దుస్తులు, సాక్స్‌లు అందుబాటులో లభిస్తున్నాయి. చిన్న పిల్లలకు సంబంధించిన మంకీక్యాప్‌లు, పులి, కోతి, చిలుక వంటి వివిధ రకాల ఆకర్షణీయమైన ఉన్ని దుస్తులు లభిస్తున్నాయి. చెవులకు రక్షణగా ఉపయోగించే ఉన్ని దుస్తులు అందుబాటులో ఉన్నాయి.



చిన్నారుల నుంచి పెద్దల వరకు..

మార్కెట్‌లో చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు స్వెటర్లు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నాయి. మహిళలకు, పురుషులకు వేర్వేరు డిజైన్లలో లభిస్తున్నాయి. రగ్గులు, కార్పెట్లు, బెడ్‌షీట్స్ వివిధ రకాల డిజైన్లలో లభిస్తున్నాయి. రూ.150 నుంచి రూ.3 వేల వరకు వివిధ రకాల ఉన్ని దుస్తులు అందుబాటులో ఉండటంతో కొనుగోలు చేసేందుకు సత్తుపల్లి పరిసర ప్రాంత ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.

మూడు నెలలు ఇక్కడే..



చలికాలం వచ్చిందంటే మధ్యప్రదేశ్ నుంచి ప్రత్యేకంగా ఉన్ని దుస్తులు తెచ్చి ప్రతి ఏటా ఈ ప్రాంతంలో విక్రయిస్తున్నాం. మూడు నెలల పాటు ఇక్కడే ఉంటాం. హోల్‌సేల్ ధరలకే విక్రయిస్తున్నాం. చలి పెరుగుతుండటంతో ఉన్ని దుస్తులకు గిరాకీ పెరుగుతుంది.

– సర్దార్ సింగ్, మధ్యప్రదేశ్

చట్టాలపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న 6వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్

సత్తుపల్లిటౌన్: విద్యార్థులకు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సత్తుపల్లి 6వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాస్ అన్నారు. స్థానిక బండి శోభనాచలం ప్రభుత్వం జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన న్యాయ చైతన్య సదుస్సులో మాట్లాడారు. కోర్టుల్లో రకాలు, వాటి పరిధిలు, పలు చట్టాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్‌జడ్జి ఎస్‌కె అయేషాసరీమ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వడ్డే లావణ్య, న్యాయవాదులు ఎస్.విజయ్‌కుమార్, జి.వెంకట్రావ్, సాంబశివరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రియాంకగాంధీ విజయంపై సంబురాలు


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్


వైరా: సంబురాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సత్తుపల్లి: కేరళలోని వయనాడ్ పార్లమెంట్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ భారీ మెజార్టీతో విజయం సాధించడం చారిత్రాత్మకమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. ఈమేరకు ప్రియాంక విజయంతో సత్తుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం రాత్రి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే, కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్‌తో పాటు కమల్ బాషా, ఆనంద్, చెన్నారావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు..

వైరా/ఎర్రుపాలెం/చింతకాని/తల్లాడ: జార్ఖండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం వైరా, ఎర్రుపాలెం, చింతకాని, తల్లాడలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకోని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, అంబటి వెంకటేశ్వర్లు, కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, నాయకులు ప్రతాపరెడ్డి, నర్సింహారావు, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, శీలం వెంకటనర్సిరెడ్డి, రాంపూడి రోశయ్య, మిట్టపల్లి నాగి, బోళ్ల గంగారావు, నాగేశ్వరరావు, సైదులు, రమేష్, రాజశేఖర్, కిషోర్, భాస్కర్, గోపి, గోవిందరావు, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

డిసెంబర్ 18, 19వ తేదీల్లో సీపీఎం జిల్లా మహాసభలు..

సత్తుపల్లి: డిసెంబర్ 18, 19వ తేదీల్లో సత్తుపల్లిలో సీపీఎం జిల్లా మహాసభలు నిర్వహించబడతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. శనివారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభల విజయవంతానికి అందరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి సర్వేశ్వరరావు, మోరంపూడి పాండు, రావుల రాజబాబు, ననందరావు, చావా రమేష్ పాల్గొన్నారు.

26న పెనుబల్లిలో డివిజన్ మహాసభలు..

పెనుబల్లి: ఈ నెల 26న పెనుబల్లిలో జరిగే సీపీఎం సత్తుపల్లి డివిజన్ 13వ మహాసభలకు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శనివారం సప్తపది ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. డివిజన్ మహాసభలు ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగపడతాయని, సీపీఎం పోరాటంతో 500 కుటుంబాలకు భూ పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

26న కలెక్టరేట్ ఎదుట ధర్నా

సత్తుపల్లి/కారేపల్లి: ఈ నెల 26న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తలపెట్టిన ధర్నాను విజయంతం చేయాలని ప్రజా, కార్మిక సంఘాల నాయకులు విమర్శించారు. స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో శనివారం జరిగిన సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు జాజిరి శ్రీను, దండు ఆదినారాయణ, లాజర్, గంటా శ్రీనివాస్ మాట్లాడారు. అదే విధంగా కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవనంలో జరిగిన అఖిలపక్ష ప్రజాసంఘాల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై ప్రకాశ్, గుగులోతు తేజ్యా నాయక్‌లు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని దీనికి వ్యతిరేకంగా రైతులు ఉద్యమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో నాయకులు వెంకటేష్, కృష్ణ, కుమారస్వామి, సీఐటీయూ మండల కన్వీనర్ నరేంద్ర, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు పాల్గొన్నారు.

జేవీఆర్ ఓసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లిరూరల్: సింగరేణి సంస్థకు తలమానికంగా ఉన్న సత్తుపల్లి జేవీఆర్ ఓసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కారానికి యాజమాన్యం కృషి చేయాలని ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్, ఫిట్ సెక్రటరీ రామారావులు శనివారం మేనేజర్ నర్సింహారావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేవీఆర్ ఓసీలో స్టాఫ్‌రూం పెంచాలని, ప్రస్తుతం ఉన్న మిషనరీ డంపర్లు, సెవల్స్, మోటార్‌గ్రేడర్, క్రేన్స్, వాటర్ ట్యాంకర్స్ మార్చాలని కోరారు. నూతన మిషనరీ కొనుగోలు చేయాలన్నారు. ప్రధాన రహదారి నుంచి జేవీఆర్ ఓసీ మెయిన్ గేట్ వరకు సెంట్రల్ లైటింగ్ డివైడర్‌తో కూడిన అప్రోచ్‌రోడ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి దేవదాస్, ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

పాల దిగుబడులపై అవగాహన

ఎర్రుపాలెం: మండలంలోని ఇనగాలి గ్రామంలో శనివారం పాల దిగుబడులపై పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యశాల డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పాడి పశువులకు పోషకాహారం ఇవ్వాలని సూచించారు. పశువుల పెంపకంలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం పాల దిగుబడుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వరరావు, టీఎల్ చారి, శంకర్‌రావు, తదితరులున్నారు.

ప్రభుత్వంపై దుష్ప్రచారం తగదు

చింతకాని: రాష్ట్రంలో ప్రజాపాలనను సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేయటం తగదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండల పర్యటనకు వచ్చి ప్రభుత్వంపై విమర్శలు చేయటం రాజకీయ ఉనికి కోసమేనన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కిషోర్, భాస్కర్, గోపి, గోవిందరావు, నాగార్జున్, ప్రసాద్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారుల నగర సంకీర్తన

తల్లాడ: తల్లాడలో శనివారం రాత్రి అయ్యప్ప మాలధారులు ఘనంగా నగర సంకీర్తన నిర్వహించారు. మల్లవరం రోడ్డులోని అయ్యప్ప పీఠం నుంచి నగర సంకీర్తన గురుస్వామి ఈలప్రోలు లాలయ్య, అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో ప్రారంభమై తల్లాడ పుర వీధుల్లో కొనసాగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించారు. అయ్యప్ప మాలధారులు భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో గురు స్వాములు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, రామక్రిష్ణ, మొక్కా బసవయ్య, బాలయ్య స్వాములు, పొన్నే శ్రీకాంత్, దూపాటి నరేష్‌రాజు, బొడ్డు శ్రీను, బొడ్డు మలయ్య, సత్యం స్వాములు పాల్గొన్నారు.

పరామర్శ

పెనుబల్లి: మండలంలోని కర్రాలపాడు, తాళ్లపెంట గ్రామాల్లో పలు కుటుంబాలను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి శనివారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కర్రాలపాడుకు చెందిన ఆళ్ల రాజాను పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆదే గ్రామానికి చెందిన జినుగు ప్రసాదరావు ప్రథమ వర్ధంతికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రసాదరావు కుటుంబ సభ్యుడు ప్రతాప్‌తో కలిసి పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, శ్రీనివాసరెడ్డి, కృష్ణవేణి, కోటేశ్వరరావు, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

24న పొంగులేటి పర్యటన

మధిర: ఈ నెల 24న మధిర మండలంలో రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించనున్నారు. ఆత్కూరు సమీపంలోని మామిడి తోటలో జరిగే రెడ్డివారి వన సమారాధన కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు.

కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రారంభం


కల్లూరులో డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలిస్తున్న అధికారులు

కల్లూరు: కల్లూరు డివిజన్ పరిధిలో ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి కాగా శనివారం నుంచి డేటా ఎంట్రీ ప్రక్రియ ప్రారంభమైంది. ఆర్‌డీఓ ఎల్ రాజేందర్ పర్యవేక్షణలో డివిజన్ పరిధిలోని కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూరు మండలాల్లో డేటా ఎంట్రీని ప్రారంభించారు. ఆయా మండలాల్లో డేటా ఎంట్రీ కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు. డేటా ఎంట్రీ పై అధికారులకు, ఎస్‌ఓలకు, ఆపరేటర్లకు పలు సూచనలు చేసారు. డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులకు సెలవులకు అనుమతి లభించదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఆర్‌ఐలు, ఎస్‌ఓలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

● వేంసూరు: మండలంలోని 26 గ్రామపంచాయితీలలో 101 మంది ఎన్యూమరేటర్ల నిర్వహించిన కుటుంబ సర్వే డేటా ఎంట్రీ శనివారం ప్రారంభమైంది. మండలంలో 16,236 కుటుంబలకు గాను 15,200 కుటుంబలకు సంబంధించిన సర్వే పూర్తియిందని, వేంసూరు 94 శాతం సర్వే పూర్తైనట్లు అధికారులు తెలిపారు. డేటా ఎంట్రీని తహసీల్దార్ ఎంఏ రాజు పరిశీలించారు. తప్పులు లేకుండ డేటా ఎంట్రీ చేయాలని సూచించారు.

ఎత్తిపోతల పథకాలకు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

ఎమ్మెల్యే చొరవతో తీరిన రైతుల ఇక్కట్లు


రాతోని ఎత్తిపోతల పథకానికి ట్రాన్స్‌ఫార్మర్లు బిగిస్తున్న సిబ్బంది

పెనుబల్లి: ఇటీవల మండలంలోని పలు ఎత్తిపోతల పథకాలకు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగివైర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీంతో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలకు సరఫరా నిలిచి.. పంట పొలాలకు నీరు అందించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. వరి చివరి దశలో నష్టం ఎదురవుతుండడంతో టేకులపల్లి ఎత్తిపోతల పథకానికి రైతులు అద్దె ట్రాన్స్‌ఫార్మర్ బిగించి మరీ నీరు సరఫరా చేసుకున్నారు. మిగిలిన పథకాల కింద భూముల్లో పంటలను చెరువుల నీటితో పండించారు. ఇక రాతోని ఎత్తిపోతల పథకానికి ఉన్న 750 కేవీ, 550 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లతో పాటుగా తాళ్లపెంటలోని 400 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ జరగగా, సమస్యను స్థానిక రైతులు ఎమ్మెల్యే మట్టా రాగమయికి వివరించగా ఆమె ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు టెండర్లు పిలిచారు. ఇంతలోనేవరి కోతలు పూర్తవుతుండడం, రైతులు రబీ సాగుకు ఏర్పాట్లు చేసుకుంటుండడంతో ఎమ్మెల్యే నీటి పారుదల శాఖ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించగా శనివారం పెనుబల్లి, తాళ్లపెంట ఎత్తిపోతల పథకాలకు ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చే పనులు మొదలుపెట్టారు. టేకులపల్లి, బయ్యన్నగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలకు సైతం కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేయిస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈమేరకు నీటిపారుదల శాఖ డీఈ రామారావు, జేఈ కిరణ్‌కు సూచనలు చేశారు.

ఆలయ నిర్మాణానికి రూ. 1.60 లక్షల వితరణ

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని ద్వారకాపురి కాలనీలో నిర్మాణంలో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ మండపంలోని పిల్లర్ల డిజైన్ నిర్మాణానికి వేంసూరు మండలం మర్లపాడుకు చెందిన కొండేటి నర్సింహారావు, అంజి దంపతులు రూ. 1.60 లక్షలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ, సోమిశెట్టి శ్రీధర్, ఉబ్బల వెంకటేశ్వరరావు, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి వితరణ


పరీక్ష సామగ్రి అందజేస్తున్న దృశ్యం

మధిర: ఈనెల 24న ఖమ్మంలో రాష్ట్రస్థాయిలో జరగనున్న జాతీయ ప్రతిభా పరీక్ష ఎన్ఎంఎంఎస్‌కు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష సామగ్రిని మధిర తహసీల్‌లో మండల సహాయ గణాంక అధికారి డీవీ సాయికుమార్ అందించారు. మాటూరు పాఠశాలలో.. హెచ్‌ఎం చెరుపల్లి శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచే ప్రతిభా పరీక్షలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా ఇటీవల జరిగిన జాతీయ బాలోత్సవ్‌లో చక్కని ప్రతిభ చూపిన విద్యార్థులకు సాయికుమార్ ప్రత్యేక బహుమతులు అందించారు. అనంతరం ఆయనను ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు సాయి కృష్ణమాచార్యులు, ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చౌడవరపు సునీత, షేక్ ఇబ్రహీం, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, లావుడ్య రవికుమార్, వరప్రసాద్, పగిడిపల్లి ఇసాక్ పాల్గొన్నారు.

వేద పాఠశాలలో రుద్రాభిషేకం

వైరా: వైరాలోని శ్రీ హరిహరసుత అయ్యప్ప క్షేత్రం సమీపంలో ఉన్న శ్రీ సత్యసాయి వేద పాఠశాలలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలను పురస్కరించుకోని స్వామి శ్రీ సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, గోసేవ భజన, హారతి, తీర్థప్రసాదం నిర్వహించి ఐదుగురు గర్భిణులకు సీమంతాలు నిర్వహించి నిరుపేదలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, కన్యదారి హనుమయ్య తదతరులు పాల్గొన్నారు.

శ్రీసత్యసాయిబాబా జయంతి వేడుకలు

సత్తుపల్లిటౌన్: శ్రీసత్యసాయిబాబా జయంతి వేడుకలను సత్తుపల్లిలోని శ్రీసత్యసాయి సేవా సమితిలో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి అభిషేకాలు, సహస్రనామార్చనలు, భజనలు, ఉయ్యాల ఉత్సవం, నగర సంకీర్తన, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జయంతి వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం, సామూహిక సీమంతాలు, విద్యార్థులు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేసినట్లు కన్వీనర్ చీకటి వెంకట్రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మజ, తనూజ, భాను, ప్రతాప్ పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవం

సత్తుపల్లి: పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పాలనా దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు బోధించారు. చక్కగా పాఠాలు బోధించిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు లాల్‌అహ్మద్, నరసింహ, వెంకటేష్, శేషుకుమార్‌లు పాల్గొన్నారు.

డబుల్ 'ఇళ్లు' మంజూరు చేయాలి

వైరారూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి యమాల గోపాలరావు డిమాండ్ చేశారు. శనివారం వైరాలోని సీపీఐ కార్యాలయంలో గంగదేవుల అధ్యక్షతన నిర్వహించిన నిర్వహించిన ఆటో కార్మికుల ఏఐటీయూసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో అశోక్, రాఘవరావు, ముత్తయ్య, అంజయ్య, వెంకటేశ్వర్లు, రాంబాబు, హనుమంతరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కమ్మజన వనమహోత్సవం


కమ్మజనసంఘం వనమహోత్సవంలో పూజలు చేస్తున్న దృశ్యం

ఏన్కూరు: కార్తీకమాసం సందర్భంగా మండలంలో కమ్మజన సంఘం ఆధ్వర్యంలో శనివారం వనమహోత్సవం నిర్వహించారు. మండల కేంద్రం సమీపంలోని మామిడితోటలో నిర్వహించిన వనసమారాధన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆట, పాటలు, మిమిక్రి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, యంద్రాతి మోహన్‌రావు, కట్ట రాజేశ్వరరావు, తాళ్లూరి అప్పారావు, మేడ ధర్మారావు, మాదినేని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వన సమారాధన..

కొణిజర్ల: మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం వన సమారాధన నిర్వహించారు. గ్రామానికి సమీపంలోని మామిడి తోటలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆట పాటలతో గడిపి.. సామూహిక భోజనాలు చేశారు. కార్యక్రమానికి పల్లిపాడు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సుజాత హాజరై విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కరామత్ అలీ, సహ ఉపాధ్యాయుడు జయరాజు, అంగన్‌వాడీ టీచర్ సువార్త, సీఆర్‌పీలు పవన్, సైదబాబు, సిబ్బంది సుజాత, చిలకమ్మ, హరిచంద్ తదితరులు పాల్గొన్నారు.

24న యాదవ వన సమారాధన

కారేపల్లి: అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఖమ్మంలోని చెరుకూరి మామిడితోటలో ఆదివారం (ఈనెల 24వ తేదీ) జరిగే యాదవ వన సమారాధనకు తరలిరావాలని యాదవ బంధువులు అధిక సంఖ్యలో తరలిరావాలని.. సింగరేణి మండల యాదవ సంఘం నాయకులు శనివారం కారేపల్లి యాదవ బజార్‌లో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు జంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఈ వనసమారాధనకు వెళ్లేందుకు కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో ఉదయం 9గంటలకు వాహనాలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు పాలిక ముత్తయ్య, ఇదిగాని ఉపేందర్, పాలిక కోటయ్య, తోకల సాయి, జంగా మధు, ఇదిగాని నగేష్ తదితరులు పాల్గొన్నారు.